


మధ్యాహ్నం రెండేసరికాడ్నుంచి జనం వీధి
మీద, సైకిళ్లమీద బిళ్లుబిళ్లుగా వడివడి ఆ
తిరణాలకు వస్తున్నారు. నూజివీడు నించి,
వాద నుంచి స్పెషల్ బస్సులు వేశారు. వా
జనాన్ని కుక్కి కుక్కి తీసుకొస్తున్నారు.
సైకిలుమీద ముగ్గురు, నల్గురు కుర్రాళ్లు
కేకలు, ఈలలు వేసుకుంటూ, పాటలు
కుంటూ ఉషారుగా వస్తున్నారు.

దొరకు ఇచ్చింది, చందావేసి పోగుచే
చందాయిచ్చేవాళ్ళు ఇచ్చింది—అంతా కల్సి
వేల సైచిలుకు డబ్బు పోగుపడిందట. ఈ
ఆ డబ్బంతా ఖర్చుచేసి, శోభనాచలస్వామి క
పెద్దపెట్టున చేయబోతున్నారు. అందుకే
యేడు పంటలు—అవి బాగా పండి, వర్షి
చేతుల్లో నాల్గు డబ్బు లాడుతున్నాయేమో, క
చూడ్డానికి పల్లెలనుంచి జనం విపరీతంగ
వ్నారు.

వెంకటేశం, చంద్రాయి, ముత్తెంవాళ్ల
అద్దదార్నుండి ఆకిరిపల్లి వచ్చేసరికి ఎండ
బడి మునిగిపోయింది. చెర్లో కాళ్ళూ చే
కడుక్కుని, ఇళ్లకాడ్నుంచి తెచ్చుకున్న అన్నం
విప్పుకుని అన్నాలు తింటం మొదలుపె
చంద్రాయి, ముత్తెంవాళ్ళు గబగబ తిని,
పోతున్నాంరో వెంకటేశా !' అని కే
కుంటూ వూళ్లోకి పోయారు.

దూరంగా కనిపిస్తున్న గుట్టమీద కొట్టు
జనాన్ని చూపించి, 'ఎందుకు మావ, వా
పీకల్దాగా అట్టా గెన్తుకుతున్నారు.' అని
గింది వెంకటేశం పెళ్ళాం లచ్చిమి. '
చూట్టానికే వెర్రిమొహమా! తిరణాల జన
గెన్తుక్కి సామికి టెంకాయలు కొట్టర
వకే, పాప, వాళ్లంతా ముందెళ్లిపోయా
అంటూ వెంకటేశం వూళ్లోకి దారితీశాడు.

ఇద్దరూ చిన్న కాలాయి దాటి
వచ్చారు. టముకుల చప్పుళ్ళు, సినిమా పా
బ్యాండు మేళాలు, ఈలలు, అరుపులు, కేక వూ
మహా సందడిగా ఉంది. బజారంతా తి
జనంతో కిక్కిరిసిపోయింది. బొమ్మలకొ
ఇత్తడిసామాను దుకాణాలు, మిఠాయి
ణాలు, టీ హోటళ్ల పాకలు, రంకుల రా
సర్కసు కంపెనీ, లాటరీలు, భజనలు,
పాములు, వేషాలు, మోటరు సైకిలు
పిట్టం సర్కసు, డేరా సినిమా, మూజిక
డెవలప్‌మెంటువారి చేతివస్తు ప్రదర్శనశా



పీటన్నిటితో ఆకిరిపేర్మి చేతులుచాచి, తిరణాల జనాన్ని 'రారండోయ్' అంటూ ఆహ్వానిస్తుందా అన్నట్లు ఉంది. ఎక్కడ చూచినా జనమే! ఎటు చూచినా వేడుకే! ఏవంపు చూచినా ఉత్సాహమే! ఎవరి మొగంలో చూచినా ఆనందమే!

స్థానిక పాఠశాల స్కౌటు కుర్రాళ్ళు జనంలో తిర్గుతూ, ఎక్కడా అల్లర్లు జరక్కుండా చూస్తూ జనాన్ని సర్దుతున్నారు. ఎర్ర బట్టలు, లాఠీలు వూపుకుంటూ జనంలో విలాసంగా తిర్గుతున్నాయి.

చీకటి పడింది. దుకాణాల్లో ఎలక్ట్రిక్ దీపాలు, గ్యాసులైట్లు వెలిగాయి. గట్టుమీద జనం కూడ కిందకు దిగివచ్చారు. తిరణాల కోలాహలం పెచ్చు పెరుగుతుంది. విజయవాడ నుండి వచ్చే బస్సుల్లో కాలేజి కుర్రాళ్ళు చాలమంది దిగారు. దిగటమే జట్లుగా కల్సి, బ్లాక్ డెవలప్‌మెంటువారి ప్రదర్శన శాలలోకి జొరబడి, అక్కడున్న 'ఒక పల్లెటి అమ్మాయిని, 'అదేమిటి, ఇదేమిటి' అని ప్రశ్నలు అడుగుతూ కంగారు పెట్టుతున్నారు.

లచ్చిమి, వెంకటేశం బజారంతా కలిపోర్లచ్చా అటూ యిటూ తిర్గారు. వెంకటేశం, లచ్చిమికి గాజు లేయించాడు. తలలో పెట్టుకునే రంగు కాగితాల పూలు అమ్ముతుంటే కొనిపెట్టాడు. తనకు కావాలని వంకాయిబుర్ర ఒకటి కొనుక్కుంది. ఐస్‌ఫ్రూట్ కొనిపెట్టించుకుని కాస్త తిని, 'కోలమ్మో, పళ్ళు జివ్వున లాగుతున్నాయి మావో!' అని కింద పారేసింది. ఖర్జూరపు కాయలు, మంచం మిఠాయి కొనిపెట్టాడు. వెంకటేశాన్ని నల్ల కళ్ళజోడు కొనుక్కోమంది. అత డొద్దన్నా, 'పెట్టుకో మావ, బలేగుంటవు' అని బలవంతం చేసింది. అరణాలన్నర పెట్టి ఒక నల్ల కళ్ళజోడు కొనుక్కుని పెట్టుకున్నాడు. ఇద్దరూ కలిసి ఉయ్యాలతొట్టేలో కూర్చుని రంకులరాటం తిర్గారు. విసురుగా తిర్గుతున్నప్పుడు లచ్చిమికి భయంవేసి వెంకటేశాన్ని గట్టిగా కావులించుకుంది.

అక్కడ్నుంచి వస్తోంటే ఒక గళ్ళ బుష్‌కోటు కాలేజి కుర్రాడు జనంలో లచ్చిమికి డాష్ కొట్టాడు. తలలోంచి కిందపడ్డ కాగితం పూలును తీసుకుంటుంటే, ఇంకోడు వంకాయ బుర్రను మొగం దగ్గరకు తెచ్చి కిర్రుమనిపించాడు.

చెరుకుగడ కొట్లకాడ చంద్రాయి కనిపించి 'చర్ బస్టావ్‌గుండులో రూపాయిన్నర దొబ్బారురా అన్న, నీకాడ ఒక అర్ధరూపాయి ఉంటే ఇవ్వరా, టీనీళ్ళు తాగటానికి కూడా లేవు' అని చెప్పి, అర్ధరూపాయి తీసుకుపోయాడు.

అక్కడ్నుంచి టీపాకలు దగ్గరి కొచ్చారు. లోపల రెండు గ్యాస్‌లైట్లు గుస్‌మని మోతలతో వెలుగుతున్నాయి. బల్లలమీద కూర్చుని జనం తెగతింటున్నారు. సప్లయి చేసేవాళ్ళు పొలికేకలు పెట్టుతున్నారు. 'నాల్గు టీ .... ఆ, సీకు, జిలేబి .... ఆరు టీ .... మొత్తం పన్నెండు టాంగ్ టియ్యలు కలుపు. అయిదు పేట్ల ఇడ్లీ .... రెండు పెసరట్లు .... అరేయి, మంచినీళ్ల గ్లాసులూ ..... గ్లాసులు తే .... ఆఁ—టీ రెడీ ......' సప్లయరు కేకలుకు, పాకలమీద తాటాకులు లేచిపోతున్నాయ్, గ్యాస్‌లైట్లు చుట్టూ ముసురుకుంటున్న పురుగులు భయంతో ఎగిరిపోతున్నాయి.

'టియ్యె తాగుతావే .... టియ్యే! మా బాగుంటదిలే .... రెండు టాంగు టియ్యలు—' వెంకటేశం టేబుకు ఆర్డరిచ్చి ఠీవిగా నిల్చున్నాడు. ఫలహారాలు తింటున్నవాళ్ళు లచ్చిమివంకే చూస్తున్నారు. నల్ల చీరమీద తెల్లటి చుక్కలు, ఎర్రటి రవిక, కొప్పులో రంగు కాగితాల పూలు, చిత్ర చూపులు చూచే కాటుక కళ్ళు, చూపర్ల హృదయాల్లో తంగేడుపూలను పూయింపజేస్తున్నాయి.

లచ్చిమి కమిటుచెంగుతో టీగ్లాసు పట్టుకుని, ఉఫ్ ఉఫ్ అని వూదుకుంటూ టీ తాగుతుంది. ప్రతి గుటక్కి కళ్ళు మూస్తుంది. వెంకటేశం పెళ్ళాన్ని చూచి నవ్వుతున్నాడు. ఇంతలో ఒకడు కాకీ బట్టలు వేసుకుని, ఇంతంత బుర్రమీసాలతో, చేతిలో లాఠీకర్ర పట్టుకుని, నోట్లో ఒక పొగ గొట్టం పెట్టుకుని అక్కడి కొచ్చాడు. వెంకటేశాన్ని చూచి వీపుమీద గట్టిగా చరువేశాడు.

వెంకటేశం కంగారుపడి, కళ్ళజోడు తీసి, ఆ వచ్చివాడొంక భయంగా చూస్తున్నాడు.

'హోరి వెంకటేశమా! నన్ను గుర్తుపట్టలేదురా, నేన్రా—మాణిక్యాన్రా!' అన్నాడు ఆ కాకీ బట్టలవాడు.

'ఆసిని, నీవట్రా మాణిక్యం! నిన్నసలు ఆనమాలు పట్టలేకపోయానొరే.'

మాణిక్యం, వెంకటేశం వూరివాడే! అయిదారుసంవత్సరాల కితం మిల్టరీలోకి పోయాడు. చిన్నప్పుడిద్దరూ దోస్తుగా తిర్గేవాళ్ళు.

గొట్టంలోంచి పొగను స్టైలుగా వదులుతూ లచ్చిమిని చూసి 'ఆ ఆడమనిషి ఎవర్రా వెంకటేసూ!' అని అడిగాడు.

'మావాళ్లేరా—నిరుడు పంటలకు పెళ్ళి చేసుకున్నారా!' వెంకటేశం సిగ్గుపడుతూ చెప్పాడు.

మాణిక్యం మళ్ళీ వెంకటేశం వీపుమీద గట్టిగా ఒకదెబ్బ కొట్టి, 'బలే ఛాన్సు కొట్టావులేరా! మంచి సూపర్నే పట్టావు.'—లచ్చిమివంకే చూస్తూ అన్నాడు.

వెంకటేశం వీపు తడుముకుంటూ మళ్ళీ కళ్ళజోడు పెట్టుకున్నాడు. ఆ నల్ల కళ్ళజోడు వెనకాల అతని కళ్ళు గర్వంతోనూ, భార్యమీద అంతులేని ప్రేమతోనూ మెరిశాయి. లచ్చిమి ఇందాక కొనుక్కొని బొడ్లో దాచుకున్న మిఠాయికిళ్ళిని తీసి వేసుకుంది. మాటిమాటికీ పండిందో లేదో అని నాలిక బయటపెట్టి చూసుకుంటుంది.

'పరేగాని, వెంకటేశూ, సర్కసు చూత్తావురా! బలేగుంటదిలే. అందులోనే నేను పని చేత్తన్నా. కంపినోడూ, నేనూ మిల్టరీలో పనిచేసేప్పుడు బలే ఇదిగా ఉండేవాళ్ళం. మిల్టరీ వదిలింతర్వాత, ఉండికి ఎట్టు తిర్గిందో టార్ తిర్గింది—సర్కసు కంపెనీ నడుపుతున్నాడు. నేనటు తిర్గి, ఇటుతిర్గి మళ్ళీ ఉమక్యే ఉండి దగ్గరకొచ్చా. ఫ్రీగా పంపుతా—పది గంటల ఆటకి. మల్లా ఇక్కడే కలవండి, వత్తారా' అని చెప్పి జనంలో కల్సిపోయాడు.

కాసేపు భజనపేపే దగ్గర నిల్చున్నారు లచ్చిమి, వెంకటేశం. మొగుడ్ని ఆ మాణిక్యం తాగిన పొగ గొట్టం లాంటిది కొనుక్కోమంది లచ్చిమి. 'ఒసెందుకే, అనకే తెచ్చినడబ్బు అయిపోవస్తే' అన్నాడు వెంకటేశం. 'కే నిత్తాలే పో' అని కుంకుమోర్లగొట్టులవయిపు తీసికెళ్ళింది. బొడ్లోంచి అణా బయటికి తీసి, ఒక మట్టి గొట్టం కొని వెంకటేశాని కిచ్చింది. దాంట్లో చుట్టపొగాకు దట్టించి, మాణిక్యంలాగా పొగ తాగుతున్న మొగుణ్ణి చూచి సంబరపడిపోయింది లచ్చిమి.

రామమందిరం దగ్గర హరికథ చెప్తుంటే వింటూ కూర్చున్నారు. రాత్రి పదిగంట లప్పుడు



మాణిక్యం వచ్చి సర్కసు చూస్తానికి పిల్చుకు పోయాడు. ఆట మొదలెట్టబోతున్నారట్టుంది, బయట డప్పులవాళ్ళు జోరుగా వరసలు కొట్టుతున్నారు. డేరా ముందు ఒకడు నోట్లో కిర్సనాయిలు పోసుకొని, మండుతున్న కాగడామీద వూస్తుంటే, పెద్ద పెద్ద మంటలు పయికి లేస్తున్నాయి. గేటుదగ్గర ఒక పహిల్వాన్, నిలేసిన తుమ్మమొద్దులాగా నిల్చున్నాడు. బుర్రమీసాలు, జులపాల జుట్టు, తెల్లటి అల్లిక బనీనుమీదేసుకున్న నల్లరంగు లాల్చి, చూచేవారి గుండెల్లోకి బాకుల్లాగా పొడిచే ఎర్రటి కళ్ళు—మనిషి చూస్తానికే భయంకరంగా ఉన్నాడు. అతని పేరు జగ్గారావు ఆ సర్కసు కంపెనీని అతడే నడుపుతున్నాడు.

'మా వూరోళ్ళురా జగ్గా—' అని చెప్పాడు మాణిక్యం.

జగ్గారావు లచ్చిమి వంక చూస్తూ, నోట్లో అప్పటిదాకా బిగపట్టి వుంచిన కారాకిళ్ళీ బయటికి వూస్తూ 'అటకా—లోపల కూర్చోపెట్టరా '! అన్నాడు.

మూడో గంట మోగింది. లచ్చిమి, వెంకటేశాన్ని గేలరీలో కూర్చోపెట్టి మాణిక్యం బయటి కెళ్ళాడు. ఒక అరగంట తర్వాత మళ్ళీ వచ్చి, 'సింహం పిల్లల్ని చూపిస్తా రారా—' అని వెంకటేశాన్ని బయటికి పిల్చుకు పోయాడు. తీగ మీద నదురూ—బెదురూ లేకుండా సైకిళ్ళు తొక్కుతున్న అమ్మాయిని ఒళ్ళంతా కళ్ళు చేసుకుని చూస్తున్న లచ్చిమి భుజంమీద ఎవరిదో చెయ్యి పడేసరికి ఉలిక్కిపడి పక్కకు చూచింది.

ఇందాక గేటుకాడ కనిపించిన జగ్గారావు నవ్వుతూ 'సర్కసు ఎలా ఉంది పిల్లా !' అని అడిగాడు

లచ్చిమి సిగ్గుతో తల వంచుకుంది.

'నీవుకూడా అట్టా తీగమీద నడుస్తావా ?' అంటూ పక్కకి జరిగి లచ్చిమిని ఆనుకుంటూ కూర్చున్నాడు.

వోలమ్మో, పడిపోనూ—వోశమ్మ, ఏంటది వయినట్టా వూగుతున్నారు ? అన్నుంచి కింద బడితే సావటానికా, బతకటానికా—అసలిళ్ళు ఆడకూతుళ్ళేనా ?' అని కళ్ళు పెద్దవి చేసి అమాయకంగా అడిగింది. గ్యాసులైట్ల కాంతిలో లచ్చిమి కళ్ళు ఆలిచిప్పల్లాగా తళతళలాడాయి.

',ఓ నీవు వూఁ అంటే వాళ్ళకన్నా మా బాగా నిన్నాడిపించనూ ?' ఓరగా తొలిగిన లచ్చిమి పమిటొంక చూస్తూ అన్నాడు జగ్గు.

'వోలమ్మో—' అని సిగ్గుపడ్తూ గువ్వలాగా ముడ్చుకుపోయింది లచ్చిమి.

వెంకటేశం, మాణిక్యం తిర్గి వచ్చేసరికి ఆట అయిపోయింది. గంట గణగణమని మోగింది. లచ్చిమి, వెంకటేశం చెరుకుగడల కొట్టుకాడ చెరుకుముక్కలు కొనుక్కుని తింటూ కోమటోళ్ళ అరుగుమీద కూర్చున్నారు. రథం రెండు గంటలకు బయలుదేరుతుందట. జనమంతా రథాన్ని చూస్తానికి కాసుక్కూర్చున్నారు. రథం వూరేగుతున్నప్పుడు జనం తోసుకోటమే తిరణాల! అదే సంబరం! కుర్రకారంతా ఆ సమయంకోసం



ఎదురుచూస్తూ, టీలు తాగుతూ, సిగరెట్లు తగలేస్తూ రోడ్లమీద జట్లుజట్లుగా తిర్గుతున్నారు.

లచ్చిమి కీనీడలో స్తంభానికి ఆనుకు కూర్చుంది. లచ్చిమి వళ్ళో తల పెట్టుకుని వెంకటేశం కునుకు తీస్తున్నాడు. జనాన్ని గజగజలాడించే చలిని మంటల్లో కాల్చి చంపటానికా అన్నట్లు కుర్రాళ్ళంత నడిరోడ్డుమీద చెత్తా చెదారం పోగుచేసి చలిమంట వేస్తున్నారు. ఎర్రటి మంటల్ని చూస్తూ, ఏదో ఆలోచిస్తూ తనలో తాను నవ్వుకుంటుంది లచ్చిమి సర్కసు జగ్గు చలిమంట దగ్గర నిల్చుని లచ్చిమి వంక వూరికే చూస్తున్నాడు. లచ్చిమి కూడ చూస్తోంది.

ఉండీ ఉండీ జనమంతా రథం బయలుదేరుతుందీ అంటూ పెద్ద గందరగోళంగా లేచారు. లచ్చిమి మొగుడ్ని లేపింది. ఇద్దరూ రథం బయలుదేరే చోటి కెళ్ళారు. రథంలో స్వామికి టెంకాయలు కొట్టుతున్నారు. హారతు లిస్తున్నారు జనం అరటిపండ్లను రథంమీదికి విసురుతున్నారు. వెంకటేశం చెయ్యి పట్టుకుని లచ్చిమి ఎగిరెగిరి స్వామిని చూస్తోంది. రథం కదిలింది—శోభనాచల స్వామి కొండ వదిలి వస్తోందాన్నట్లు ఆ మహా రథం కదిలింది. జనంలో తొక్కిసలాట ఎక్కువయింది. పోలీసుల లాఠీ కర్రలు పయిన ఎగురుతున్నాయి. కేకలు, అరుపులు, తిట్లు, ఏడ్పులు, ఈలలు, చప్పట్లు—సముద్ర ఘోషలాగా, ఒక మహా ప్రళయంలాగా ఉంది. స్వామి రథం ముందుకు సాగిపోతుంది.

"ఇంతకుముందు నిన్ను చూసినట్టు జ్ఞాపకం" అన్నాడు జడ్జి.
"అయితే అయి ఉండవచ్చునండి. నాకు డబ్బు బాకీపడ్డ వాళ్ళు చాలామంది ఉన్నారు. వారి ముఖాలన్నీ నాకు జ్ఞాపకం లేవండి" అన్నాడు దర్జీ పనివాడు.

కటంగూరు సురంజన్ రెడ్డి (శ్రీరాములపల్లె)

వెంకటేశం ఆ జనంలోంచి ఎలాగో బయటపడ్డాడు. పక్కన లచ్చిమికోసం చూశాడు. లచ్చిమి కనిపించలేదు. 'లచ్చిమో' అని గట్టిగా పిల్చాడు. ఆ పిలుపు ఆ మహా సందడిలో ఎవరికి వినవస్తుంది ? ఎవరు పలుకుతారు ? మళ్ళీ జనంలోకి జొరబడి లచ్చిమికోసం వెతికాడు. 'ఓసి లచ్చిమో!' అని పిల్చాడు. పలువులు విరిగి, తెలుపులు పెరిగేవర్కు లచ్చిమికోసం వెతుకుతానే ఉన్నాడు—లచ్చిమి కనిపించలేదు. 'ఓసి లచ్చిమో!' అని పిలుస్తానే ఉన్నాడు—లచ్చిమి పలకలేదు.

క్షణక్షణానికి తీక్షణ మవుతున్న సూర్య కిరణాలవేడిమికి తిరణాల జనప్రవాహమంతా ఇంకిపోయిందా అన్నట్లు జనమంతా పల్చబడ్డారు. వెంకటేశం బజార్లు, సందులు, గొందులు అన్నీ పిచ్చివాడులాగా తిర్గుతున్నాడు' లచ్చిమికోసం. లచ్చిమి జాడ ఎక్కడా కనిపించలేదు.

"చెరువుగట్టుకాడ, ఎవరో ఆడకూతుర్ని పదిమంది మొగాళ్ళు బలవంతంగా చెరిచారంట, చచ్చి పడుంది—' అని ఎవరో చెప్పుకుంటూ అటు పోతున్నారు. అది విని వెంకటేశం చెర్వుకాడికి పరిగెత్తికెళ్ళాడు. కాని, ఆ అభాగ్యురాలు ఎవరో ! టీపాకల దగ్గర సద్ది ఇడ్డీనులు తింటున్న చంద్రాయి వాళ్ళను, 'మీ వదినె కనిపించిందిరా' అని నీరసంగా అడిగాడు. 'లేదరన్నా—' అనే సమాధానం వినేసర్కి ఇంకా నీరసపడిపోయాడు. పోలీసుస్టేషను దగ్గర ఎవరో తప్పిపోయిన ఆడవాళ్ళూ, పిల్లలూ ఉన్నారంటె అక్కడి కెళ్ళాడు. అక్కడా నిరాశే ఎదురయింది ! మాణిక్యంగా డెక్కడన్నా కనిపిస్తాడేమో అని చూశాడు. వాడూ అజా పజా లేడు. 'ఇంటికాడ' అమ్మా, అయ్యా వద్దన్నందుకూ, తిరణాల కొచ్చినందుకూ—' .... అన్నట్లుగా డీలా పడిపోయి, మొగాలు వ్రేలాడేసుకుని ఇళ్ళకుపోతూన్న వాళ్ళూరి కన్నమ్మ, సావిత్రి వాళ్ళను—'అమ్మాయి, మీ అక్క ఏడన్నా కనిపించిందే !' అని అడిగాడు. 'తెలియదు బావ !' అన్నారు.

ఉదయం పది గంటలు దాటింది. ఎక్కడ దుకాణాలు అక్కడే ఎత్తేస్తున్నారు. పొరుగూళ్ళ జనమంతా వెళ్ళిపోయారు. ఉన్న వూరివాళ్ళు నిద్దర్లు పోతున్నారు రాత్రంతా జనంతో, సందడితో కళకళలాడిన వూరు, కళాకాంతులు లేక భావురుమంటుంది.

వెంకటేశం ఇక పెళ్ళాం కనుపిస్తదన్న ఆశను నిరాశ చేసుకుని, ఉసూరుమంటూ వూరిదార్ని పట్టాడు జంటగా వచ్చిన వెంకటేశం, ఒంటిగా పోతున్నాడు. తన ప్రాణంలో ప్రాణంగా, తన బతుక్కి అర్థంగా, తనకు దేముడిచ్చిన వరంగా, తన మగసిరికి సిరిగా, తన ఆశలకు బరిగా చూసుకుంటున్న లచ్చిమిని ఆకిరిపిల్లి తిరణాలకు అర్పితం చేసి పోతున్నాడు.

* * *

నాల్గు సంవత్సరాల తర్వాత—

ప్రతి ఏడులాగే ఆకిరిపిల్లి తిరణాల వచ్చింది. తిరణాలకు పల్లెపల్లెలనుండి జనం వచ్చారు. పెళ్ళాం పోరు పడలేక వెంకటేశం కూడ బయలుదేరాడు. ఈ నాల్గు సంవత్సరాల్లోనూ వెంకటేశం జీవితంలో చాల మార్పులు వచ్చాయి. చావాళ్ళి వరకు లచ్చిమిని మర్చిపోలేకపోయాడు. తిరణాల్లో లచ్చిమి బలవంతంచేసి కొనిపించిన నల్ల కళ్ళజోడునూ, పొగగొట్టాన్నీ ఎప్పుడూ చూస్తూ కూర్చునేవాడు. ఆ నల్ల కళ్ళజోడు పెట్టుకుంటే తన కళ్ళకు ప్రపంచమంతా లచ్చిమే కనిపించేది. ఆ పొగ గొట్టంతో చుట్ట పొగ తాగుతుంటే, ఆ పొగలో కూడ లచ్చిమి చిరునవ్వు మొగమే కని

పించేది. ఎప్పుడూ ఆ రెండు వస్తువుల్నే చూస్తూ ఎక్కణ్ణుంచో, ఎలాగో లచ్చిమి మళ్ళా వస్తదని ఎదురుచూస్తూ ఉండేవాడు. ఈ అంతులేని నిరీక్షణ మూడు దీర్ఘ సంవత్సరాలు సాగినా ఆ లచ్చిమి రాలేదు అసలు లచ్చిమి బతుకుందో, లేదో, ఏమయిందో! ఇలా వెంకటేశాన్ని వదిలేస్తే మనిషిక చేతికిరాడని ఆయినవాళ్లంతా బలవంతంచేసి, మేనత్త కూతురు సీతను యిచ్చి నిరుడు పెళ్లి చేశారు.

తిరణాలకు తీసుకెళ్లమని సీత అడిగింది. ఒకసారి ఈ తిరణాలవల్ల దెబ్బతిని ఉంటంవల్ల 'వద్దే, పాడు తిరణాల!' అన్నాడు. సీత కళ్లనిండా నీళ్ళు నింపుకుంది. అది చూచి, 'పోన్లే పిల్లబొంద—సర్దా పడుతుంది' అనుకొని 'సరే, పాయే' అన్నాడు. సీత కళ్లలో నిండుగా నవ్వింది.

తిరణాల్లో సీతకు గాజు లేయించాడు. రిబ్బను ముక్కలు, తళుకేసిన రంగు కుంకుం, వంకాయి బుర్ర, తల్లోకి రంగు పూలు కొనిపెట్టాడు. టీ త్రాగారు. అణా పెట్టి జిలేబి కొనిపించుకుంది. కిళ్లీ కావాలంది. ఇప్పించాడు. రంకులరాట్నం ఎక్కారు. గిర్రు గిర్రున తిర్గుతుంటే—ప్రతి గుర్రంమీద, ప్రతి ఉయ్యాల తొట్లోను లచ్చిమే కనిపించింది. ఈసారి వెంకటేశానికి కళ్లు తిర్గాయి. 'ఏంది బావ!' అని సీత ఎగతాళి చేసింది. సర్కసు చూపించమని సీత అడిగింది. వద్దే అనేసరికి ఏడుపుమొగం పెట్టింది. 'సరే నీవు వెళ్లి సూడు, నేను ఈడే కూచుంటా' అని సీతను సర్కసు డేరాలోకి పంపి, తనొక కోమటోళ్ల అర్గుమీద కూర్చున్నాడు. లచ్చిమి వళ్లో తల పెట్టుకుని నిద్దరపోవటం గుర్తుకు వచ్చింది. వెంకటేశం పయిగుడ్డతో కళ్ళు తుడ్చుకున్నాడు.

బఫూన్‌గాళ్లిద్దరు చేసే పనులకు సీత పొట్ట చేత్తో పట్టుకుని నవ్వింది. ఇంతలో పెద్రి వస్తోంది అన్నారు. గంట మోగింది. ఒక అందమయిన అమ్మాయి వయ్యారంగా నడ్చుకుంటూ వచ్చి అందరికీ వంగి నమస్కారాలు చేసింది తీగమీద నడిచింది సైకిలు తొక్కింది. ఉయ్యాలమీద ఫీట్సు చేసింది సీత వళ్లంతా కళ్లు చేసుకుని చూస్తోంది అందరూ చప్పట్లు కొట్టారు. మళ్లీ అందరికీ నమస్కారాలు చేసి, బఫూన్‌గాడి నడ్డిమీద ఒక దెబ్బ కొట్టి లోపలికెళ్లిపోయింది. సీత భుజంమీద ఎవరో చెయ్యి వేశారు. పక్కకు చూచింది. ఒక బుర్ర మీసాలవాడు, కోరచూపులు చూస్తూ నవ్వుతున్నాడు.

బఫూన్‌గాడు పాములాంటి దేదో తెచ్చి జనం మీదికి విసిరివేశాడు. అందరూ గల్లంతుగా లేచారు. ఆ గొడవలో గ్యాలరీ ఒకవయిపు విరిగింది. దాని మీద జనమంతా కింద పడ్డారు. అంతా గొడవ కేకలు, ఈలలు. గ్యాసులైట్లు డిమ్ము అయ్యాయి. కాసేపు డేరా అంతా చీకటి. ఆ చీకట్లో ఎవరో సీతను గట్టిగా పట్టుకున్నారు.

ఇంకో అయిదు నిమిషాలకు అంతా సర్దుబాటయింది. మళ్లీ ప్రదర్శనం జరుగుతుంది.

* * *

సీత ఒక రేకుల షెడ్డులో బస్తాలమీద పడి ఉంది. భయంతో గజగజ వణుకుతూ చుట్టూ చూచింది. ఒకమూల గుడ్డిదీపం వెలుగుతుంది. అక్కడో డబ్బామీద ఇందాక తీగమీద నడచిన అమ్మాయి కూర్చుని ఉంది. ఆ పక్కగా నిలేసిన తుమ్మమొద్దులాగా ఒక ఆకారం నిల్చుని ఉంది.

'జాగ్రత్త—తప్పించుకుపోకుండా చూడు!' ఆ మొద్దు ఆకారం అంటుంది.

'ఈయేడు దీనికి మూడిందా? ఎందుకు జగ్గు, ఇలాంటి పన్లు చేస్తావు? పాపం, ఆపిల్ల ఎవరో? ఆపిల్ల తాలూకువాళ్లు ఎంత వెదుకుతారో? నీవు చేసే ఈపని ఎంత పాపమో, ఎంత నేరమో ఆలోచించావా?' తీగమీద నడచిన అమ్మాయి గొంతుక పలికింది.

'...ఛా నోర్‌మూయ్! మన కంపెనీ ఎలా నడుస్తది? మనకి పైసలు ఎట్టా గిట్టుతాయి. ఈ పిల్లెవతో బాగుంది. బాగా ట్రైనింగు యిస్తే, మన కన్ని విధాల ఉపయోగపడ్తుంది. పిచ్చివేషా లెయ్యకి, పిక్కెగిరిపోకుండా చూడు. ఆటయిందట్టుంది. నేను వెళ్ళుతున్నా—జాగ్రత్త!'

జగ్గు వెళ్లిపోయాడు. పెద్రి బరువుగా నిట్టూర్చింది. సీత భయంగా లేచి నిల్చుంది. పెద్రి దీపంబుడ్డి పట్టుకుని దగ్గరి కొచ్చింది. సీత అమాయక మొగం, భయంభయంగా చూచే కళ్ళు, చూచేసరికి పెద్రి కడుపు తరుక్కుపోయింది

'జడుసుకున్నావా? భయం లేదులే—నీపేరేమిటి?'

'నాపేరా సీత! బోలమ్మో, చీకట్లో ఎవడో నాసెయ్యట్టుకుని, ఒకసేత్తో నోరుమూసి బరబర ఈడ్చుకొచ్చి ఈడ పడేసుండు. ఈ తుమ్మమొద్దు! అమ్మో, ఆడి సూపులు సూత్తుంటె మా వూళ్లో ఏటలు తెగేసే వెట్టెంకడులా గున్నాడు.'

ఈ మాటలకు పెద్రికి నవ్వు వచ్చింది. ఏవో అనుబంధ భావాలు గుండెల్ని చుట్టేశాయి.


"మీ దేవూ రేమిటి? నీవు ఒక్కదానివే వచ్చావా?'

ఈ ప్రశ్నతో సీత ఏడుపు లంకించుకుంది. ఏడుస్తూ, వెక్కుతూ, 'మరే, మా అమ్మగారిదేమో నూజేడు దగ్గర సుంకోలు. మా బావదేమో, ఇక్కడే రాగిసెర్ల ...... వూ—వూ— బావ, వెంకటేశం బావ. అసల్కి మా బావ వద్దే పాడు తిరణాల అన్నాడు. నేనే నచ్చినదాన్ని తీసికెళ్లమని పోరెట్టి ఏడ్పి తీసికొచ్చా—ఈడగేమో ఇట్టగయింది—బావో, వో, వో—వెంకటేశం బావో—' అంది.


పెద్రి గుండెలు తరుక్కుపోయాయి. సీతకు ధైర్యంచెప్పి, సముదాయించి ఇలా అడిగింది:

'అయితే, మర్నీ బావ సర్కసుకు రాలేదే?'


'వద్దే పాడు సర్కస్సు అన్నాడు బావ. నేను దిక్కుమొగ మెట్టితే, సరే నీవు సూడుమని పంపిండు బావ—వెంకటేశంబావా, వా, వా—నేను కనిపించ



# తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది

## ఎక్కసంగా బొక్కడం ఆనందం



ఇలాంటి ఆనందకర సన్నివేశాలను శాశ్వతంగా ఉంచుకోవడం ఆగ్ఫా సింక్రో బాక్స్ కెమేరాతో ఎలా సాధ్యమో చెప్పడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే అందరికి అందుబాటులో ఉండే ధర ఎలాంటి వారైనా ఫొటోలు తీయడానికి అవకాశంగా కెమేరా నిర్మాణం కాగా పసితనంలో ముద్దుగా వుండే అనేక చేష్టలను పెద్దతనం వచ్చిన తర్వాత కూడ చూచుకొని ఆనందించడానికి దీనికి మించినది లేదు

ధర రు 29 50 స్థానిక పన్నులు అదనం

ఆగ్ఫా
సింక్రో బాక్స్
కెమేరా

ఇండియాలో మొట్ట మొదటి తరగతికి చెందిన ఫొటోగ్రాఫిక్ పరిశ్రమ ఉత్పత్తి చేస్తున్నది!

హోల్ డిస్ట్రిబ్యూటర్లు **ఆగ్ఫా ఇండియా లిమిటెడ్**

బొంబాయి • కలకత్తా • న్యూఢిల్లీ • మద్రాసు!

CBAI 18 TEL


## లచ్చిమి

పోయేతలికి పిచ్చోడులాగా తిర్గుతాడు బావ—మా వెంకటేశంబావ అసలే పిచ్చిమాలోకం! తొలి పెళ్లిది ఇట్టాగే ఈ సంబరంలోనే తప్పిపోయింది అంతకుముందు ఉసేరుగా ఉండే బావ ఆ విశారంతో పిచ్చోడయిపోయాడు మా వూళ్లోంత ఇక ఈడ్ని ఇట్టొదిలేత్తే సేతికి రాడని నన్ను కట్టారు బావ! మా వెంకటేసం నేను కూడ లేపోతే సచ్చిపోతాడు ఆ సచ్చిన ముండ—అసలు సచ్చిందో, ఎవడితోనన్నా పోయిందో—మూలానా సగం చచ్చాడు బావ—మా వెంకటేశంబావా, వా, వా'

పెద్రి చేతిలోని దీపంబుడ్డి జారి కింద పడింది ఆ షెడ్డంతా చీకటితో నిండిపోయింది సీత భయంతో పెద్రిని కౌగిలించుకుంది— సీతను గట్టిగా గుండెల కదుముకుంది పెద్రి సీత కన్నీరు పెద్రి సాటిన్ సిల్కు జాకిట్ను తడుపుతుంది

'అయితే సీతా, మీ బావ మొదటి పెళ్లాం పేరేమిటి?'

'ఏమో—లచ్చిమిలాగుంది మా బావ కళ్లజోడొకటి, ఏదో గొట్టం ఒకటి పట్టుకుని, ఒక్కడే కూసోని, ఎప్పుడూ లచ్చిం, లచ్చిం అని గొణుక్కుంటుంటాడు'

సీత వీపుమీద పెద్రి చేతులు వణికాయి సీత ముతక జాకెట్టు పెద్రి వేడి కన్నీటితో తడుస్తుంది పెద్రి గొంతుకలో ఏడ్పు తొంగి చూసింది

'పాపిష్టిముండ. మీ బావ మొదటి పెళ్లాం నీ బావ ఉసురుకొట్టి ఎక్కడున్నా కుక్కచావు చస్తది—పద, నిన్ను నీ బావకు ఒప్పగిస్తా, నేను ఏమయినా సరే, నిన్నొదిలేసినందుకు జగ్గా నన్ను చంపినా సరే పా మీ బావ ఏమి తెలియని పిచ్చోడులాగున్నాడు—కనిపెట్టుకు సూసుకో—ప—'

పెద్రి కళ్లు తుడ్చుకుని, సీతను వెంటబెట్టుకుని ఎవ్వరూ చూడకుండా కీసీజల్లో నడ్చుకుంటూ చెరుకుగడ కొట్టాల వెనకాల కొచ్చింది 'కాసేపు ఇక్కడే ఉండు, జనంతో మీబావ కనిపించనప్పుడు వెతుదువుగాని—' అని చెప్పి ఇద్దరూ చీకట్లో చెరుకుగడల వెనకాల నిల్చున్నారు

చలిమంటల్లోంచి అగ్నికీలలు పయిపయికి లేస్తున్నాయి అవెంత లేచినా కాస్త ఎత్తే! అక్కడక్కడే!—అవి చీకట్లోకి సాగి, మూల మూలల్లో జరిగే పాపాల్ని కాల్చలేవుగా!

సీత, 'అడ్గో మా వెంకటేశు బావ' అంటూ పరుగెత్తుకుంటూ పోయి—సీతకోసం తిర్గి తిర్గి ఎక్కడా కనిపించక చలిమంట కాడికి ఉస్సూరుమంటూ వచ్చిన—వెంకటేశాన్ని గట్టిగా వాటేసుకుని బావురుమంది చలిమంట వెలుగుల్లో వెంకటేశం పళ్లు కళ్లజోడు తళతళ మెరిసింది

సీత బావ—నల్ల కళ్లజోడు పెట్టుకున్న వెంకటేశాన్ని చూచి, నిలేసిన ఆ చెరుకుగడల కానుకుని చీకట్లో ఎక్కి ఎక్కి ఏడ్చింది పెద్రి—ఒకప్పటి 'లచ్చిమి'!! ★